ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 21 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:18



## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 20 ప్రజా జ్యోతి:**

స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మిగతా 2 లో

# 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - బీజేపీకి కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చినప్పటి నుండి 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెమాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిఅన్నారు. మండిపడ్డారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్‌రెడ్డి మాట్లాడుతూబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మిగతా 2 లో



# మృతుని కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేషియా అందించిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్, ఆగస్టు 20(ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ హాస్టల్ దగ్గర జరిగిన విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ట్రాన్స్ కో 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించింది.గత ఏడాది ఏప్రిల్ 28న జరిగిన ఈ ప్రమాదంలో జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలానికి చెందిన హన్మండ్ల వికాస్ రెడ్డి అనే విద్యార్థి మరణించాడు. మిగతా 2 లో

## డంప్ యర్డ్ మట్టి పొలాల్లోకి రాకుండా తక్షణమే చర్యలు తీసుకోండి

### - ఆర్జీ 3 జీఎంను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష

**మంథని, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**



సింగరేణి ఓబి డంప్ యర్డ్ మట్టిని రైతుల పొలాల్లోకి రాకుండా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సింగరేణి ఆర్జీ 3 జీఎం మధుసూదన్ ను ఆదేశించారు. ఈనెల 7న మంథని మండల సర్వసభ్య సమావేశంలో ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 2 నుండి డంప్ యర్డ్ వందురు మట్టి వచ్చి నాట్లు వేసిన వరి పొలాలను కప్పివేయడంతో కన్నాల రైతులు తీవ్రంగా నష్టపోయారని గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశాడు.మండల సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ రావడంతో కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మిగతా 2 లో

# 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

స్వాతంత్ర్యోద్యమంతో సంబంధం లేని బీజేపీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధీ కుటుంబంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తోందన్నారు . 1950లో భారత జాతీయ కాంగ్రెస్ వందేమాతరం గీతాన్ని జాతీయ గీతంగా ఆమోదించిందని, 1951లో జనసంఘ్ పార్టీ ఆవిర్భవించిందని, 1980లో అదే భారతీయ జనతా పార్టీగా అవతరించిందని పేర్కొన్నారు. అందువల్ల బీజేపీకి కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ నాయకులను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.సోనియా గాంధీకి రెండుసార్లు ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ ఆమె సున్నితంగా తిరస్కరించారని నరేందర్‌రెడ్డి అన్నారు. మల్లికార్జున ఖర్గే నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన విద్యార్థులపై దమనకాండకు పాల్పడిన బీజేపీ ఇప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీజేపీతో ఉన్న చీకటి ఒప్పందాల ఫలితంగానే రాష్ట్రంపై రూ.8 లక్షల కోట్ల అప్పు భారం పడిందని ఆరోపించారు. అప్పట్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు.ప్రధాని మోదీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.సమావేశంలో పర్వతం మల్లేశం, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, కుర్ర పోచయ్య, జీడి రమేష్, ముక్క భాస్కర్, లయక్, మూల కృష్ణారెడ్డి, పెద్దిగారి తిరుపతి, మేకల నర్సయ్య, మామిడి సత్యనారాయణరెడ్డి, తోట అంజయ్య, గుడిపాటి రమణారెడ్డి, షెహెన్షా, ఖలీల్, బత్తుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేషియా అందించిన ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి

కాగా, ట్రాన్స్ కో ఇస్తున్న రూ.5 లక్షల చెక్కును గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మృతుని తల్లిదండ్రులు హన్మండ్ల ప్రభాకర్ రెడ్డి,స్వప్నలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడూతూ వికాస్ రెడ్డి మృతితో ఆ కుటుంబం అనుభిస్తున్న బాధను తీర్చలేకపోయినా, ఇప్పుడు అందిస్తున్న ఐదు లక్షల సాయం వారి కుటుంబానికి కొంతమేర అండగా అండగా ఉంటుందన్నారు.విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు, హాస్టళ్లు,పాఠశాలలు, విద్యార్థులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉండటం,స్తంభాలు దెబ్బతినడం లేదా ఇతర సమస్యలు కనిపిస్తే వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో అల్లునూరు ఏడీ పి.లక్ష్మిపతి రాజు, ఏఈ వెంకటరెడ్డి, ముస్తలాపూర్ ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. దేశంలో సాంకేతిక, సమాచార రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డంప్ యర్డ్ మట్టి పొలాల్లోకి రాకుండా తక్షణమే చర్యలు తీసుకోండి

మొదటిపేజీ తరువాయి

దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం కన్నాల గ్రామాన్ని సందర్శించి డంప్ యర్డ్ మట్టిని పరిశీలించారు. ఇంకోసారి మట్టి రాకుండా చూడాలని ఆర్జీ 3 జీఎం మధుసూదన్ ఆదేశించారు. వరి పొలాలు కోసిన వెంటనే కన్నాల ఊర చెరువుకు వెళ్లే ఒర్రెను పూడిక తీయాలని జిల్లా కలెక్టర్ ను గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ కోరారు వెంటనే స్పందించి ఒర్రెను పూడిక తీసి లైనింగ్ చేయాలని ఆర్జీ 3 జీఎం మధుసూదన్ కు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## ఏం అర్ పి ఎస్ ఆధ్వర్యంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడికి సన్మానం

**ఇల్లంతకుంట ఆగస్టు 20(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు ను గురువారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షుడు కాసుపాక సురేష్ శలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు టి మోహన్ రెడ్డి, ఇల్లంతకుంట గీతా కార్మిక సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య గౌడ్, కొట్టే వెంకన్న, ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్, ఇల్లంతకుంట గీతా కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**గంభీరావుపేటఆగస్టు 20 (ప్రజా జ్యోతి);**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నాడు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని చేసిన సేవలను కొనియాడారు. భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సేవలు చేశారని, అతని అడుగుజాడలలో నడవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాండ్ల బాల్ క్ష్మి, మల్యాల రాజ్వీర్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, గౌరీ శంకర్, టేకుమల్ల ప్రవీణ్, ఎడబోయిన ప్రభాకర్, దేశెట్టి రాజశేఖర్, తాజుద్దీన్, నరేష్ వర్మ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అనంతారశీ గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ చేసిన తహసీల్దార్

**ఇల్లంతకుంటఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం రోజు స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ రాచకట్ల సురేష్, స్థానిక సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ లు రేషన్ షాపు వద్ద కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రాజు,డీలర్ గోనెపల్లి మధు,గ్రామ కార్యదర్శి మారుతి, మాజి సర్పంచ్ చల్ల నారాయణ, వార్డ్ సభ్యులు గోనెపల్లి లావణ్య వెంకటేష్, వొల్లాల నర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**చొప్పదండి, ఆగస్టు 20( ప్రజాజ్యోతి):**

నవ భారత నిర్మాత, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నవ భారత నిర్మాణానికి పునాది వేసిన నాయకులు, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో టెలికాం, కంప్యూటర్ రంగాల ఆధునీకరణకు పునాది వేసి సమాచార సాంకేతిక పితామహుడిగా పేరు గావించిన వ్యక్తని, దేశంలో ఓటు వేసే కనీస వయస్సు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత ఆయనేదనన్నారు. జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టి జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించి దేశంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలని కృషి చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ అని, దేశం ఇప్పుడు ఇంతలా పురోగతి చెందడానికి ఆయన అప్పుడు తీసుకు వచ్చిన సంస్కరణల వల్లనే అని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు,మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం,వివిధ గ్రామ సర్పంచ్ లు గన్ను శ్రీనివాస్ రెడ్డి,మాచర్ల జగన్,పెద్దేల్లి సురేష్,మున్సిపల్ కౌన్సిలర్ లు కొట్టే సునిత అశోక్,గుర్రం రాజేందర్ రెడ్డి,పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్,వడ్లూరి అనుష శ్యామ్ సుందర్,నాయకులు గుర్రం రమేష్ గౌడ్,ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, కడారి శంకర్, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలక వర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ తనిఖీ చేసిన సర్పంచ్ గంగ సాయవ్వ

**గంభీరావుపేట ఆగస్టు 20 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారం గురువారం సందర్శించి పిల్లలకు ఇస్తున్న ఆహారంపై అంగన్వాడీ టీచర్ కమలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని పాలు గుడ్లు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ ఉపాధ్యాయురాలని కోరారు. వీరి వెంట ఉప సర్పంచ్ కూరెల్లి రామచంద్ర రెడ్డి , అంగన్వాడీ టీచర్ కమల పాల్గొన్నారు.



## మనీలాలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ “ఆది“

**వేములవాడ,ఆగస్టు,20:ప్రజాజ్యోతి.**

ఫిలిప్పీన్స్ దేశ రాజధాని మనీలాలోని ఎల్బిఐఎస్ హోటల్లో స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ బృందం ఘనంగా నిర్వహించింది.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, డా. ఆర్. భూపతిరెడ్డి. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రాజీవ్ గాంధీ గారి ఆశయాలు, ఆధునిక భారత నిర్మాణానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు..ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల పాల్గొన్నారు.



## నిరుపేద అమ్మాయి పెళ్లికి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్ అందజేత

### - ధర్మారం ముదిరాజ్ యువజన సంఘం



**కోనరావుపేట, ఆగస్టు.20(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని రజక కుటుంబానికి చెందిన నేరెళ్ల జమున కు పెళ్లి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్ ను ధర్మారం ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు అందజేశారు .తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో పేదరికం లో ఉన్న యువతి పెళ్లికి సహాయం చేశారు . మున్ముందు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపడతామని సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు సురేష్,ధర్మారం గ్రామ అధ్యక్షుడు పడిగె విజయ్, వెంకటేష్,అభిషేక్ ,రమణ,మహేష్,ప్రశాంత్ మరియు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు .

# బిజెపి నాయకుల ధర్నా రాస్తారోకో

## - బస్సులు నడిచేలా తాత్కాలిక మట్టిరోడు ఏర్పాటు చేయాలి

## బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్





**గంభీరావుపేట ఆగస్టు 20 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారిపై బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థుల తో కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి లింగన్నపేట మట్టి రోడ్డు పనులు పూర్తిచేసి బస్సుల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడుకోడె రమేష్ మాట్లాడుతూ, గంభీరావుపేట మరియు లింగన్నపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెన పనులను పూర్తిచేయాలని కోరారు. . మండల కేంద్రానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు విద్యార్థులు బస్సుల ద్వారా రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని చుట్టూ తిరిగి రావాలంటే 20 కిలోమీటర్ల దూరం పడుతుందని విద్యార్థులు సమయానికి స్కూలుకు కాలేజీలకు రాలేకపోతున్నారని, ప్రస్తుతం వెంటనే మట్టి రోడ్డు నిర్మించాలని అలాగే బస్సులు వచ్చే విధంగా చూడాలని కోరారు. ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు విద్యార్థుల వద్దకు తాసిల్దార్ మారుతి రెడ్డి మరియు ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ వచ్చి నాయకులకు విద్యార్థులకు సర్ది చెప్పి వారం పది రోజులలో తాత్కాలిక మట్టిరోడు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, జిల్లా బిజెపిఅధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్, తిరుపతి, ఎక్కల దేవి చంద్రం యాదవ్, కొక్కు దేవేందర్ యాదవ్, రాజేష్ చారి తోపాటు డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటిఆరోగ్యంపైఅవగాహనకు పెద్దపీట

## - లయన్స్ క్లబ్ ఉచిత కంటి ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



**వేములవాడ, ఆగస్టు,20:ప్రజాజ్యోతి.**

కంటి ఆరోగ్యంపై విద్యార్థుల్లో అవ గాహన పెంపొందించడంతో పాటు, కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురు వారం నిర్వహిం చారు. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చక్రవర్తి ఐ కేర్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి విద్యార్థులు, కళాశాల సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బచ్చు వంశీకృష్ణ, కొమ్మ నటరాజ్,డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో పలువురు విద్యార్థులు, సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తించారు. అవసరమైన వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. కంటి చూపు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కంటి సమస్యలు ఎదురైనప్పుడు పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. లైన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బచ్చు వంశీ సూచించారు.

**సేవాకార్యక్రమాలకుప్రాధాన్యం**

సామాజిక సేవలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు అందించడం ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం కలిగిందన్నారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన సలహాలు, సూచనలు అందడంతో శిబిరంలో పాల్గొన్న వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు మోటూరి శ్రీనివాస్, చీకోటి సంతోష్, శంకరయ్య, రవీందర్, విష్ణు, శరణ్య, అస్మా, భూశ్రా, సుధాకర్, తాటికొండ శ్యామ్, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ కు ఘన సన్మానం


**ఇల్లంతకుంట ఆగస్టు 20(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం రోజు మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ప్యాక్స్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన యాస తిరుపతి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి కి మండల సంఘం నాయకులు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వైస్ చైర్మన్ యాస తిరుపతి మాట్లాడుతూ ప్యాక్స్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తూ అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు జిల్లా ఉపాధ్యక్షులు ఉడుతల వెంకన్న, మండల అధ్యక్షులు అవారు బాలయ్య, మున్నూరు కాపు సర్పంచ్ లు కముటం రాములు, నాయిని నవీన్ కుమార్, చదువాల పరశురామ్ మండల కార్యవర్గం సభ్యులు, వివిధ గ్రామాల సంఘం నాయకులు ప్రెస్ క్లబ్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



# తెర్లుమద్ది గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**ముస్తాబాద్, ఆగస్టు 20( ప్రజా జ్యోతి):**



తెర్లుమద్ది గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ సిద్దిపేట బస్ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.తెర్లుమద్ది గ్రామం నుంచి ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు, వ్యాపారులు వివిధ అవసరాల కోసం సిద్దిపేట, కామారెడ్డి పట్టణాలకు రాకపోకలు సాగిస్తుంటారని సర్పంచ్ తెలిపారు. సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.కామారెడ్డి నుంచి ఉదయం 6 గంటలకు బస్సు ప్రారంభించి, సాయంత్రం 6 గంటలకు సిద్దిపేట నుంచి బస్సు నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సిద్దిపేటకామారెడ్డి మధ్య నడిచే బస్సును ఇబ్రహీంపూర్, తెర్లుమద్ది మీదుగా నడిపించాలని విజ్ఞప్తి చేశారు.బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తే విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు, రైతులు, ఇతర గ్రామస్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బైతి దుర్గమ్మ తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా బస్సు సర్వీసును ప్రారంభించాలని ఆమె కోరారు.



# బదనకల్ గ్రామంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

**ముస్తాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య, రేషన్ డీలర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్ టి. శీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాయం రంజిత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చింతల ప్రశాంత్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. నూతన రేషన్ స్మార్ట్ కార్డులతో పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆహార భద్రత పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మోర్రపూర్‌లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మోర్రపూర్‌లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

**ముస్తాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ భూక్య రాజునాయక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాధావత్ నర్సింహా, జెల్ల మానస నరేష్, కుల సంఘం అధ్యక్షులు సూర్య నాయక్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బాధావత్ గోవర్ధన్ నాయక్, జీపీఓ, పంచాయతీ కార్యదర్శి, సీనియర్ మేట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, లబ్ధిదారులు కార్యక్రమంలో పాల్గొని కొత్త రేషన్ కార్డుల పంపిణీపై సంతోషం వ్యక్తం చేశారు.



# ముస్తాబాద్‌లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ముస్తాబాద్, ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**

భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించి, యువతకు ఎన్నో అవకాశాలు కల్పించిన దూరదృష్టి కలిగిన నాయకుడని అన్నారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలక పాత్ర కల్పించారని పేర్కొన్నారు. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో సాంకేతిక, సమాచార, టెలికమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని తెలిపారు. నేడు దేశంలో సమాచార సాంకేతిక రంగం సాధిస్తున్న అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు ఎంతో కీలకమని అన్నారు.
గ్రామీణ భారత అభివృద్ధికి కూడా రాజీవ్ గాంధీ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని, గ్రామ పంచాయతీలకు అధికారాలు, నిధులు అందించడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేశారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, యువతకు అవకాశాలు, సాంకేతిక పురోగతి, బలమైన ప్రజాస్వామ్యం ఆయన దూరదృష్టికి నిదర్శనాలని గజ్జెల రాజు అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ, యువత భవిష్యత్తు, గ్రామీణాభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లా బాలిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెలి శ్రీనివాస్, ఆరుట్ల మహేష్, ఆత్మ డైరెక్టర్లు కొండల్ రెడ్డి, టి. శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు ఆగుళ్ల రాజేశం, ఉచ్చిడి బాలిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కాంపల్లి శ్రీనివాస్, కొప్పు రమేష్, వేముల సత్యం, మిరుదొడ్డి భాను, రంజాన్ నరేష్, ధీటి నర్సింలు, కర్ణాకర్, గూడెం బాలయ్య, ఆంజనేయులు, షాదుల్ పాప, బాలసాని శ్రీనివాస్, ఏద్దండి మహేందర్, పుల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్ఎస్‌యూఐ నాయకులు భాను, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాములపల్లిలో వానరానికి హిందూ సంప్రదాయ పద్ధతుల్లో అంత్యక్రియలు



**ఇల్లందకుంట, ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**

శ్రీరాములపల్లి గ్రామంలో అనుకోకుండా మృతి చెందిన వానరానికి గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్య రవికుమార్ ఆధ్వర్యంలో హిందూ సంప్రదాయ పద్ధతుల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. వానరాన్ని భక్తిశ్రద్ధలతో ఖననం చేసి, సంప్రదాయబద్ధంగా అంతిమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంతడుపుల సారయ్య, రాజు, కారోబార్ వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది మల్లేష్, ప్రశాంత్, రామారావుతో పాటు గ్రామ ప్రజలు బిక్షపతి, లచ్చమ్మ, లింగయ్య, నరేష్, కిరణ్, శ్రీనివాస్, సుధాకర్, మహేంద్ర, రవి, సంజీవయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ

**ధర్మారం, ఆగస్టు20(ప్రజా జ్యోతి):**

తాను పుట్టి పెరిగిన సొంత గ్రామంపై ఉన్న మమకారంతో ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తూరు ప్రభుత్వ పాఠశాలకు రూ.30 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను గురువారం కొలుముల ఫౌండేషన్ తరఫున బహూకరించారు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ప్యూరిఫైయర్‌ను ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కొలుముల పెద్ద గంగన్న ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సత్యం, ప్రైమరీ హెచ్‌ఎం ప్రసన్నకుమారి మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శుద్ధమైన తాగునీటి సదుపాయం కల్పించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల అవసరాలకు స్పందిస్తూ దామోదర్ యాదవ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందించిన దామోదర్ యాదవ్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దామోదర్ యాదవ్ తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బత్తిని సరిత, ఉపాధ్యాయులు, కొలుముల ఫౌండేషన్ గ్రామ అధ్యక్షుడు పులకొల్ల లింగమూర్తి, వార్డు సభ్యులు కోడూరి నాగజ్యోతి, కనకయ్య, పాఠశాల సీఆర్పీ బట్టు కుమారస్వామి, అంగన్‌వాడీ టీచర్ తాళ్ల విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను వేగవంతం చేయాలి

## - వచ్చే విద్యా సంవత్సరంలో ప్రారంభించాలి

## - పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** వచ్చే విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభించేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంథని మండలం అడవిసోమన్ పల్లిలో నిర్మాణం అవుతున్న యంగ్ ఇండియా



ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్



శ్రీహర్ష మాట్లాడుతూ పనుల పురోగతికి సంబంధించి నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను ఆదేశించారు.

### - విద్యార్థుల రెగ్యులర్ హాజరు, కనీస విద్యా ప్రమాణాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలి

అనంతరం అడవిసోమన్ పల్లి లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ శ్రీహర్ష పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. మంథని మండలంలోని కన్నాల, అడవిసోమన్ పల్లి, మంథనిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విస్తృతంగా పర్యటించారు.క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.

# భూగర్భ జలాల పరిరక్షణతోనే భావితరాలకు బంగారు భవిష్యత్తు:

## - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

### - వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నమూనా ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజ

**వేములవాడ,ఆగస్టు,20:ప్రజాజ్యోతి.**

భావితరాలకు మంచినీటి కొరత లేని బంగారు భవిష్యత్తును అందించడమే ధ్యేయంగా, వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చే ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రతీ ఒక్కరూ ఒక పవిత్రమైన బాధ్యతగా చేపట్టాలి“ అని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విరుచుకుపడుతున్న ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, నానాటికీ వర్షపాతం గణనీయంగా పడిపోతోంది అన్నారు. సరైన వర్షాలు లేక రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి ఎద్దడి తలెత్తే ముప్పు పొంచి ఉందన్నారు. ఈ ప్రమాదాన్ని ముందస్తుగా గ్రహించి, ప్రజల్లో చైతన్యం నింపేందుకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలోనే మొట్టమొదటిసారిగా నమూనా ఇంకుడు గుంత నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వర్షం కురిసినప్పుడు ఆకాశం నుంచి పడే ప్రతీ నీటి బొట్టు మురుగు కాలువల పాలై వృథాగా కొట్టుకుపోకుండా నేరుగా నేలలోకి ఇంకిపోతేనే భూగర్భ జలమట్టాలు పెరుగుతాయి“ అని వివరించారు.“ఇంకుడు గుంతలు అనేవి కేవలం మట్టిలో తవ్వే గుంతలు మాత్రమే కావు; అవి మన పట్టణానికి నీటి భద్రతను ఇచ్చే ప్రాణాధారాలు. బావులు, బోర్లు ఎండిపోకుండా నిరంతరం జలకళతో ఉప్పొంగాలంటే ఇంకుడు గుంతల నిర్మాణం ఒక్కటే ఏకైక మార్గం. కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పురపాలక అధికారులు ప్రతీ వార్డులోనూ పర్యటించి ప్రజలకు ఇంకుడు గుంతల ప్రాముఖ్యతపై, నీటి పొదుపుపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ గృహ యజమాని తమ ఇంటి ప్రాంగణంలో తప్పనిసరిగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకొని, ఈ నీటి సంరక్షణ మహోద్యమంలో భాగస్వాములు కావాలి“ అని చైర్మన్ కోరారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యంగా తవ్వకం చేపట్టిన ఈ ఇంకుడు గుంత నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్, మున్సిపల్



కమిషనర్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి







**ఇల్లందకుంట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ కేవలం ప్రధానమంత్రి మాత్రమే కాదని, భారతదేశాన్ని భవిష్యత్తు వైపు నడిపించాలని కలలు కన్న దూరదృష్టి కలిగిన నాయకుడని అన్నారు. యువతపై అపారమైన నమ్మకంతో దేశ అభివృద్ధిలో వారికి కీలక పాత్ర ఉండాలని ఆయన విశ్వసించారని తెలిపారు. కంప్యూటర్, టెలికమ్యూనికేషన్, ఆధునిక సాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని, నేటి డిజిటల్ భారతదేశానికి కనిపించే పునాదుల్లో ఆయన దూరదృష్టి కూడా ఒక ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. యువతకు ప్రజాస్వామ్యంలో మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా కోట్లాది మంది యువతకు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించారని గుర్తు చేశారు.

## యువత రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే ఆలోచనతో ముందుకు సాగిన రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సాంకేతిక అభివృద్ధి, విద్య, యువత సాధికారత, ఆధునిక భారత నిర్మాణం కోసం ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరచిపోలేమన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, యువతకు అవకాశాలు కల్పించడం, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం అందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు.

## 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు

రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయించారు. ఫారం-6 ద్వారా సేకరించిన దరఖాస్తులను ఇల్లందకుంట తహసీల్దార్ పి. మనోజ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, పెద్ది శివకుమార్, ఎక్కేటి సంజీవరెడ్డి, కళ్లెం సత్యనారాయణరెడ్డి, ఏలేటి రఘుపతిరెడ్డి, కనుమల్ల సంపత్, ఎక్కేటి మధుసూదన్ రెడ్డి, గొడుగు మానస, వంగ రామకృష్ణ, బొమ్మ శ్రీనివాస్, జిల్లెల్ల సందీప్ రెడ్డి, బండి మల్లయ్య, గోరుకుంట్ల స్వామి, మూడెత్తుల రమేష్, మేడద తిరుపతిరెడ్డి, బోగం సాయిరాం, మూడెత్తుల మల్లేష్, మర్రి వీరారెడ్డి, గుండారపు సాయికుమార్, గూడెపు ఓదెలు, ఆరే రమేష్ రెడ్డి, గంసాని తిరుపతి, రేణిగుంట రవీందర్, మంకు ఐలయ్య, భోగం పృథ్వీరాజ్, రావుల ఎల్లయ్య, రావుల రాజబాబు, మారేపల్లి వంశీ, ఎండి లాల్ మహ్మద్, కొప్పుల మల్లారెడ్డి, దాసరి తిరుపతి, మురహరి రాజు, జిల్లెల్ల దేవేందర్ రెడ్డి, జిల్లెల్ల రాంప్రసాద్, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, దార నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో అదృశ్యమైన మహిళ కరీంనగర్‌లో ప్రత్యక్షం

## - మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**

ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన అదృశ్యమైన రూపా రాథోర్ (35) అనే మహిళను కరీంనగర్ రూరల్ పోలీసులు గుర్తించి గురువారం ఆమె కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 3వ తేదీ రాత్రి ఇరుకుల్ల గ్రామ శివారులో ఓ మహిళ ఒంటరిగా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆమెను తమ ఆధీనంలోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణలో ఆమె ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉధమ్‌సింగ్ నగర్ జిల్లా ఖాటీమా ప్రాంతానికి చెందిన రూపా రాథోర్‌గా గుర్తించారు. భర్తతో గొడవ కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆమె కరీంనగర్‌కు చేరుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మహిళ భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ఆమెను శక్తి సదన్‌కు తరలించి అవసరమైన సదుపాయాలు కల్పించారు. అనంతరం ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించగా వారు కరీంనగర్‌కు చేరుకుని పోలీస్ స్టేషన్‌లో తమ కుమార్తెను కలుసుకున్నారు. పోలీసులు రూపా రాథోర్‌ను ఆమె తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడంతో పాటు, స్వస్థలానికి వెళ్లేందుకు రైలు ప్రయాణ ఖర్చులు, భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. తమ కుమార్తెను సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, పోలీసు సిబ్బందికి రూపా రాథోర్‌తో పాటు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యాబుద్ధులు నేర్పిన గురువుపై ఇంతటి ఘాతుకమా?

## - ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యపై సామాజిక కార్యకర్త శశిధర్ రెడ్డి తీవ్ర ఆవేదన

## - నిందితులకు కఠిన శిక్ష విధించాలి.. - పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

**వీణవంక, ఆగస్ట్ 20(ప్రజాజ్యోతి )**

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి రూపారెడ్డిపై జరిగిన దారుణ హత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని వీణవంక మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ఎలుక శశిధర్ రెడ్డి అన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువునే హతమార్చడం అత్యంత దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జల్సాలు, వ్యసనాల కోసం విద్యార్థులు ఇలాంటి పాశవిక చర్యకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలు సమాజం మొత్తం తలదించుకునేలా చేస్తున్నాయని అన్నారు. ఈ ఘటన విద్యారంగానికే తీరని మచ్చగా మారిందని పేర్కొంటూ, హత్యకు పాల్పడిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించి, బాధితురాలి కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

### పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి


తల్లిదండ్రులు పిల్లల మార్కులు, ర్యాంకులపైనే కాకుండా వారి ప్రవర్తన, స్నేహాలు, అలవాట్లపై కూడా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. చిన్న వయసు నుంచే నైతిక విలువలు, బాధ్యత, జీవన నైపుణ్యాలను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు.

### మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

గంజాయి, ఇతర మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని శశిధర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు యువతకు చేరకుండా ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### పాఠశాలల్లో లైఫ్ స్కిల్స్ విద్య తప్పనిసరి చేయాలి

పుస్తక జ్ఞానంతో పాటు భావోద్వేగాల నియంత్రణ, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, మంచి-చెడుల మధ్య విచక్షణ వంటి అంశాలను విద్యార్థులకు బోధించేలా పాఠశాల స్థాయి నుంచే లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని శశిధర్ రెడ్డి కోరారు. ఇలాంటి హృదయవిదారక ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం, విద్యా సంస్థలు, తల్లిదండ్రులు, సమాజం సమష్టిగా బాధ్యత తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# పత్తిపాక విద్యార్థులకు దాతల చేయూత




**ధర్మారం, ఆగస్టు20(ప్రజా జ్యోతి):**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో గురువారం ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు.మొత్తం 120 మంది విద్యార్థులకు రూ.54 వేల విలువైన స్పోర్ట్స్ డ్రెస్సులను గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సరిత చేతుల మీదుగా అందజేశారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సరిత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందించిన దాతలు వర్ష జ్యువెల్లరీ యజమాని యాద వీరేశం, గ్రామ వార్డు సభ్యుడు జోగుల కొమురయ్యలక్ష్మిలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు రూ.54 వేల విలువైన 120 స్పోర్ట్స్ డ్రెస్సులను అందించిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యాభివృద్ధితో పాటు విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు దాతలు అందిస్తున్న సహకారం గొప్పదని పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధికి దాతలు ఇదే విధంగా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.వర్ష జ్యువెల్లరీ యజమాని యాద వీరేశం స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీకి సహకరించగా, జోగుల కొమురయ్య తన తండ్రి జోగుల హన్మంతు జ్ఞాపకార్థం సహకారం అందించారు.దాతల సేవలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు అభినందించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూసాల మల్లేషం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సరిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ ఏలేటి పద్మలచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద, సిరిపురం సునిల్,అరుణశ్రీ, సౌజన్య, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్‌సాగర్, వార్డు సభ్యులు రెచవేణి మహేష్, నాయకులు మాందాల హరీష్, ఎన్నంపల్లి మునిందర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మీడియా సమావేశంలో మున్సిపల్ పాలకవర్గంపై మాధవి రాజు విమర్శలు



**వేములవాడ,ఆగస్టు,20:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల తనపై మరియు పార్టీపై వచ్చిన పలు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షంలో ఉన్న తమ పార్టీ నాయకులు అక్రమ నిర్మాణాలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రశ్నిస్తే, దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, పాలన పారదర్శకంగా సాగిందని స్పష్టం చేశారు. చేపూరి మధుకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి ప్రాథమిక సంబంధం లేదని, కావాలనే కొందరు వ్యక్తులు తమ పార్టీపై అవాస్తవ ప్రచారాలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత పాలకులు అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు చులకన కాకూడదని సూచించారు.మున్సిపాలిటీలోని 24వ వార్డు పరిధిలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎవరు ఇచ్చారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో బఫర్ జోన్‌లోని ఇళ్లపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన అధికారులు, ఇప్పుడు ఆ దిశగా ఎలాంటి పురోగతి చూపకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 35 నుండి 40 మందికి నోటీసులు జారీ చేసి, అనంతరం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.తమకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నందునే ప్రజా సమస్యలు, అవినీతిపై గళమెత్తుతున్నామని తెలిపారు. స్థానిక ప్రజల ఆశీస్సులతోనే తాము వరుసగా ఐదుసార్లు ప్రజాప్రతినిధులుగా గెలుపొందామని, 9వ వార్డ్, 10వ వార్డుల ప్రజల సహకారమే తమ బలమని పేర్కొన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు వెంగళ శ్రీకాంత్ గౌడ్, అనిత, వాసాల శ్రీనివాస్, లావణ్యలతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఏనుగు తిరుపతిరెడ్డి, నిమ్మచెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి రామచంద్రం, గూడూరి మధు, కొండ నరసయ్య, కనకయ్య, నీలం శేఖర్, క్రాంతి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకరపట్నం మండల గ్రామీణ మౌలిక వసతులకు బలం అభివృద్ధిలో చారిత్రాత్మక ముందడుగు

**శంకరపట్నం.ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ప్రజా అవసరాలకు ప్రాధాన్యతడ అభివృద్ధికి పెద్దపీట మానకొండూర్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారి చొరవతో శంకరపట్నం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం పెంచారు.శంకరపట్నం మండలంలో ఒకే రోజు పలు ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ జరగడం మండల అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా నిలిచింది.గ్రామీణ మౌలిక వసతులకు బలం తాడికల్ ఙూ భవనానికి భూమిపూజమొలంగూర్ ఙూ భవనానికి భూమిపూజ కొత్తగట్టు ఙూ భవనానికి భూమిపూజ కేశవపట్నం ఙూ భవనానికి భూమిపూజ ప్రజలకు మెరుగైన వైద్య సేవలుకన్నాపూర్ హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభం కేశవపట్నం హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభంగ్రామీణ ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందేలా ఆరోగ్య మౌలిక వసతులను బలోపేతం చేయడంలో ఇది కీలకమైన అడుగు.

**పేదల సొంతింటి కలకు భరోసా**

కేశవపట్నంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం చేసే దిశగా మరో అడుగు పడింది.

**ప్రజలతో కలిసి అభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకత్వం**



ఈ కార్యక్రమాల్లో మాజీగ్రాుజ ఙాజజ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి తిరుపతి తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ఙాుజూ చైర్మన్లు, బసవయ్య గౌడ్ మహేష్ గౌడ్ ఉప సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.శంకరపట్నం మండల ప్రజల తరఫున గౌరవ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 20 ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, కళాశాల బ్యాగులను అందిస్తోంది. ఇందులో భాగంగా పెద్దపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి 12 నోట్‌బుక్స్‌తో పాటు కళాశాల బ్యాగును ప్రిన్సిపాల్ జి. రవీందర్ రెడ్డి అందజేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని ప్రభుత్వం ఉచితంగా అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి లైబ్రేరియన్ జె. శ్రీనివాస్తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## - ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

## - ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 20 ప్రజా జ్యోతి:**

పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించారు.గురువారం స్థానిక నందన గార్డెన్ లో ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, రెడ్ క్రాస్ సొసైటీ వారికి 85 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలాలు, పట్టణాలలో జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు చేసుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేసిన ఫోటోగ్రాఫర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.అనంతరం ఫోటోగ్రఫీ వృత్తిలో ఉంటూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్లను, సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల



ఉదయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్,అరుణ్,రాజు,మంచిర్యాల జిల్లా నాయకులు సురేష్,సాగర్,సుధాకర్,పెద్దపల్లి జిల్లాలోని పట్టణ,మండల అసోసియేషన్ ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి లతో పాటు 200మంది ఫోటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# సారు.. పంట నష్టపరిహారం ఇప్పించండి

## - రూ.6 లక్షలు ఇస్తామని హామీ.. రూ.1.50 లక్షలే చెల్లించారు

## - మిగిలిన రూ.4.50 లక్షలు ఇప్పించాలని రైతు వేడుకోలు

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 20 ప్రజా జ్యోతి:**

పంట నష్టపరిహారం కింద రూ.6 లక్షలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన విత్తన కంపెనీ ప్రతినిధులు ఇప్పటి వరకు రూ.1.50 లక్షలు మాత్రమే చెల్లించారని, మిగిలిన రూ.4.50 లక్షలు ఇప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాల్వశ్రీరాంపూర్ మండలం ఉప్పటపల్లి గ్రామానికి చెందిన రైతు ముస్కు బుచ్చయ్య కోరారు. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పటపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 947లో 8 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని 'దయాల్ సీడ్స్' కంపెనీకి చెందిన అడమగ వరి విత్తనాలతో పంట సాగు చేశారు. కంపెనీ ప్రతినిధులు జి.ఎం. తిరుపతి, రాజ్‌కుమార్ సమక్షంలో పంట సాగు చేసినట్లు తెలిపారు. కంపెనీ ఏజెంట్ శివ మంచి దిగుబడి వస్తుందని హామీ ఇవ్వడంతో సాగుకు ముందుకు వెళ్లినట్లు పేర్కొన్నారు.అయితే పంట పూత దశకు చేరుకున్న సమయంలో మగ పుష్పాల నుంచి పుప్పొడి రాకపోవడంతో పంట దిగుబడి దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ విషయాన్ని కంపెనీ ఏజెంట్ శివ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని బుజ్జయ్య ఆరోపించారు. అనంతరం పంట నష్టాన్ని గుర్తించిన కంపెనీ ప్రతినిధులు ఎకరాకు రూ.75 వేల చొప్పున 8 ఎకరాలకు మొత్తం రూ.6 లక్షల పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఐతే హామీ ఇచ్చిన మొత్తంలో ఇప్పటి వరకు కేవలం రూ.1.50 లక్షలు మాత్రమే చెల్లించారని, ఇంకా రూ.4.50 లక్షలు బకాయిగా ఉన్నాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన పరిహారం కోసం కంపెనీ ప్రతినిధులు జి.ఎం.



తిరుపతి, రాజ్‌కుమార్, శివకుమార్‌లను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందించడం లేదని తెలిపారు. పంట సాగు కోసం విత్తనాలు, ఎరువులు, ఇతర పెట్టుబడుల కోసం అప్పులు చేయడంతో ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని బుజ్జయ్య పేర్కొన్నారు. నష్టపరిహారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అలాగే సుల్తానాబాద్ సీఐకి వినతిపత్రం అందజేయగా, ఫిర్యాదును కాల్వశ్రీరాంపూర్ ఎస్సైకి బదిలీ చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ అక్కడ కూడా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, కాల్వశ్రీరాంపూర్ ఎస్సై స్పందించి కంపెనీ ప్రతినిధులను పిలిపించి తనకు రావాల్సిన రూ.4.50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని బుచ్చయ్య కోరారు. తనకు న్యాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇతర రైతులు ఇలాంటి పరిస్థితులకు గురికాకుండా 'దయాల్ సీడ్స్' యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఫిలిప్పీన్స్ విదేశాంగ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ బృందం

**వేములవాడ,ఆగస్టు,20:ప్రజాజ్యోతి.**

ఫిలిప్పీన్స్ దేశ రాజధాని మనీలా లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుల బృందం గురువారం సందర్శించింది. విదేశాంగ శాఖ అధికారులతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపింది.

ఫిలిప్పీన్స్ దేశం విదేశాలలో పనిచేసే ప్రవాసుల కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను అత్యుత్తమ విధానాలను తెలంగాణ బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

బృందానికి సారథ్యం వహిస్తున్న కమిటీ ఛైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి గల్ఫ్ కార్మికులకు ఎలా అండగా ఉండాలి అన్న అంశాలపై ఫిలిప్పీన్స్ అధికారులతో విపులంగా చర్చించారు.

ఫిలిప్పీన్స్ దేశంలో అమలు చేస్తున్న వలస కార్మికుల విధానాన్ని, తెలంగాణ రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాల్లో నివాసం ఉంటున్న సుమారు 15 లక్షల మంది కార్మికులకు అండగా ఉండేందుకు త్వరలో ఒక విధానాన్ని రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్, డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి తెలిపారు.



ఫిలిప్పీన్స్ దేశ పర్యటనలో భారత విదేశాంగ శాఖ ఫస్ట్ సెక్రటరీ నీలేష్ కుమార్ రాయ్ ఈ బృందానికి సంపూర్ణ సహకారాన్ని అందించారు.



# పెన్షన్ దరఖాస్తులకు ఈ నెల 31 వ తేదీ గడువు

- దరఖాస్తులను స్వీకరించి, ఆన్ లైన్ చేయాలి- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి
- పకడ్బందీ ప్రణాళిక ప్రకారం జలసిరి పనులు చేపట్టాలి- పప్పుధాన్యాలు, నువ్వులు పండించడంపై రైతులకు అవగాహన కల్పించాలి- పెన్షన్ దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్లు, జలసిరి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల జూతీఙ్అఅఆగస్టు -20 (ప్రజాజ్యోతి)**

చేయూత పెన్షన్ దరఖాస్తుల కోసం ఈ నెల 31 వ తేదీ తుది గడువు అని, దీనిపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, జలసిరి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై జిల్లాలోని ఎంపీడీఓ లు, వ్యవసాయ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. చేయూత పెన్షన్ల ప్రక్రియ, దరఖాస్తుల గడువుకు సంబంధించి దరఖాస్తుదారులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని, ఈ నెల 31 వ తేదీ పెన్షన్ దరఖాస్తులు సమర్పించేందుకు తుది గడువు అని కలెక్టర్ వెల్లడించారు. మున్సిపాలిటీలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు(తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు మొత్తం ఏడు రకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలని, వారు సమర్పించిన పత్రాలు అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయా లేవా అనే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.

వితంతు మహిళలు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలు గ్రామాల్లో 30 ఏండ్ల వయసు, పట్టణాల్లో 35 ఏండ్ల వయసు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని, వీరికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, వార్డు అధికారులు ధృవీకరణ చేయాలని, గీత కార్మికులు 50 ఏండ్ల వయసు ఉండాలని, ఎక్సైజ్ శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రంతో పాటు, గీత కార్మికుల సొసైటీలో సభ్యులుగా ఉండాలని స్పష్టం చేశారు. నేత కార్మికులు 50 ఏండ్ల వయసు ఉండాలని, హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖ వారి గుర్తింపు పత్రం ఉండాలని తెలిపారు. ఫైలేరియా బాధితులు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డయాలసిస్ బాధితులు ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దివ్యాంగులకు సదరం శిబిరం ద్వారా మంజూరు అయిన 40 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం, చెవిటి వారికి 51 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం ఉండాలని సూచించారు. తల సేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులు కూడా యూడీఐడీ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు ఆధార్ కార్డ్, వయసు ధ్రువీకరణ (ఓటర్ కార్డు/జనన ధ్రువీకరణ పత్రము/విద్యాభ్యాసం ధ్రువీకరణ పత్రం) రేషన్ కార్డ్, తహసీల్దార్ జారీ చేసిన ఆదాయ దృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్ బుక్ ఉండేలా చూడాలని సూచించారు.

### రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో రూ. 5 లక్షలలోపు తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండలాల్లో నమూనా గృహాలు నిర్మించామని, చందుర్తి మండలం కట్టలింగంపేటలో రూ. 5 లక్షల లోపు నిర్మించిన ఇళ్ల గురించి వివరించి, గృహ నిర్మాణంలో అనవసర ఖర్చులు లేకుండా, నాణ్యతతో నిర్మాణాలు చేపట్టేలా, పేద కుటుంబాలకు భారంగా మారకుండా తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఎంపీడీఓలు పంచాయతీ కార్యదర్శులతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ నిర్మాణాల వేగాన్ని పెంచాలని ఆదేశించారు.

రెండో దశ మంజూరుకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, అనంతరం అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### జలసిరి పనులు చేపట్టాలి

వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఫాంపాండ్స్, బోర్‌వెల్ రీచార్జ్ పనులు, సామాజిక ఇంకుడు గుంతలు తదితర నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా, యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వర్షపు నీటిని సాధ్యమైనంత మేరకు ఒడిసిపట్టేలా గ్రామాల వారీగా అవసరమైన పనులను గుర్తించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు రైతులకు జలసిరి పనులపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు తమ పొలాల్లో అవసరమైన ఫాంపాండ్స్, బోర్‌వెల్ రీచార్జ్ తదితర నీటి సంరక్షణ పనులను ఈజీఎస్ ద్వారా చేపట్టుకోవచ్చనే విషయాన్ని రైతులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. నీటి సంరక్షణకు సంబంధించిన పనులను రైతులు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

### లాభదాయకమైన పంటలు పండించేలా అవగాహన..

రైతులకు లాభదాయకమైన పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మండలాల వారీగా పంటల సాగు పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కూరగాయలు, పప్పుధాన్యాలు, ఆయిల్‌పామ్, నువ్వులు, వేరుశనగ, తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని రైతులకు వివరించాలని అన్నారు. ఎల్ నినో ప్రభావం, పంట మార్పిడి, నీటి సంరక్షణ చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, తదితర అంశాలపై రూపొందించిన పోస్టర్లను అన్ని గ్రామాల్లో పంపిణీ చేసి, ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో, పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఏఓ అఫ్జల్ బేగం, హార్టికల్చర్ అధికారి శరత్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

**జమ్మికుంట, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ను కరీంనగర్ జిల్లా ట్రైనీ కలెక్టర్ పి. హరిప్రసాద్ గురువారం సందర్శించారు. వర్మీ కంపోస్ట్, వర్మీ వాష్, పశుగ్రాసం, నర్సరీ యూనిట్లను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న వరి, పత్తి, కంది, కూరగాయల క్షేత్రాలను సందర్శించి రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకాలను తెలుసుకున్నారు. భూసార పరీక్ష కేంద్రం, ఎస్ ఆర్ టి విధానంలో సాగు చేస్తున్న పరిశీలనా క్షేత్రం, సోలార్ డ్రైయర్ యూనిట్‌ను పరిశీలించారు. తక్కువ పెట్టుబడితో స్థిరమైన వ్యవసాయ విధానాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు, వ్యవసాయ విద్యార్థులకు కేవీకే అందిస్తున్న శిక్షణ, సాంకేతిక మార్గదర్శకాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది, అధికారులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- ల్యాబ్ సాంకేతిక నిపుణులకు హామీ
- టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకరన్న

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 20 ప్రజా జ్యోతి:**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకరన్న, టీఎన్‌జీఓస్ కార్యదర్శి ఐ.రెడ్డి సందీప్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం జిల్లా ల్యాబ్ సాంకేతిక నిపుణులు టీఎన్‌జీఓస్ ఉపాధ్యక్షుడు వీరగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ల్యాబ్ సాంకేతిక నిపుణుల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు వివరించిన పలు సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఉద్యోగికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్‌జీఓస్ నాయకత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని ల్యాబ్ సాంకేతిక నిపుణులు పేర్కొన్నారు. ఉద్యోగులకు అండగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తమకు ఎంతో భరోసానిస్తోందన్నారు.

ఈ సందర్భంగా టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకరన్న, కార్యదర్శి ఐ.రెడ్డి సందీప్‌రెడ్డిలను ల్యాబ్ సాంకేతిక నిపుణులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ల్యాబ్ సాంకేతిక నిపుణుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర కృష్ణకుమార్, కార్యదర్శి సిద్ధ మధు, సంఘ బాధ్యులు పిట్టల శ్రీనివాస్, సంపత్‌రెడ్డి, సుజా వొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# జెండా మల్లికార్జున స్వామి దేవస్థానానికి నూతన కమిటీ

**ధర్మారం, ఆగస్టు20(ప్రజా జ్యోతి):**

బొట్లవనపర్తి గ్రామంలోని శ్రీ జెండా మల్లికార్జున స్వామి దేవస్థానానికి నూతన కమిటీని గురువారం యాదవ కులబంధువుల సమక్షంలో ఎన్నుకున్నారు. దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటు ఆలయ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించేలా నూతన కమిటీని ఏర్పాటు చేశారు.నూతన కమిటీ చైర్మన్‌గా ధారవేణి రాజయ్య, వైస్ చైర్మన్‌గా ధారవేణి రాజములు,క్యాషియర్‌గా ధారవేణి మహేష్,ప్రధాన కార్యదర్శిగా ధారవేణి భూమయ్య,ప్రచార కార్యదర్శిగా ఆవుల అంజయ్య, కోశాధికారిగా మరి అంజయ్య ఎన్నికయ్యారు.అదేవిధంగా సలహాదారులుగా ధారవేణి ఓదెలు, ధారవేణి సది, సంగ సంపు లచ్చయ్యలను ఎంపిక చేశారు. నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. కమిటీ ఎన్నిక సందర్భంగా యాదవ కులబంధువులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**కోనరావుపేట, ఆగస్టు.20(ప్రజా జ్యోతి)**

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. యువతకు ప్రజాస్వామ్యంలో మరింత ప్రతినిత్యం కల్పించేందుకు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా కోట్లాదిమంది యువతకు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ దేశానికి ఎనలేని సేవలు చేశాడని భారత ప్రధానిగా దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి కంప్యూటర్ సేవలు తేవడం లోపాటు,ఆర్థిక సంస్కరణలో నూతన ఒరవడి తీసుకొచ్చారని దేశ ప్రధానిగా భారత ప్రజల కోసం తన ప్రాణాలు అర్పించాడని సత్యం అన్నారు. అనంతరం సర్ కార్యక్రమంలో భాగంగా ఫామ్ సిక్స్ ను నూతన ఓటర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ ఫిరోజ్ పాషా, గొట్టే రుక్మిణి,సర్పంచ్ లు కాశీరాం,పన్నాల లక్ష్మారెడ్డి, మంతని మల్లరెడ్డి ,బందెల సదానందం మల్యాల మనోజ్, కుమార్,భాస్కర్,కార్తీక్, రాస రవి,కరెడ్ల రమేష్ రెడ్డి,కొల శ్రీనివాస్, పథకం శ్రీనివాస్,ఇద్దగిరి నరేష్,బెజిగం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఐవీ నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి

## - స్వచ్ఛంద సంస్థలతో సమీక్ష సమావేశంలో

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి:**

జిల్లాలో హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర సూచించారు. హెచ్ఐవీ నియంత్రణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, కేసులను ముందుగానే గుర్తించడం, చికిత్స అందించడం తదితర అంశాలపై జిల్లాలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వై. పవిత్ర మాట్లాడుతూ ప్రజల్లో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ఉన్న అపోహలు, భయాలను తొలగించి శాస్త్రీయమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ఐవీ సోకిన వారిని వివక్షకు గురిచేయకుండా వారికి అండగా నిలవడంతో పాటు, అవసరమైన వైద్య సేవలను అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హెచ్ఐవీ కేసులను ముందుగానే గుర్తించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా యువత, వలస కార్మికులు, ఇతర ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న వర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హెచ్ఐవీ పరీక్షల పట్ల ప్రజల్లో ఉన్న భయం, సంకోచాన్ని తొలగించేలా సలహాలు, అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి క్రమం తప్పకుండా చికిత్స అందేలా చూడాలని, మందులను మధ్యలో నిలిపివేయకుండా అవగాహన కల్పించాలని డాక్టర్ పవిత్ర సూచించారు. చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సేవలకు అనుసంధానం చేయాలని తెలిపారు. హెచ్ఐవీ నివారణ, పరీక్షలు, చికిత్సకు సంబంధించి ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గుర్తించిన హెచ్ఐవీ బాధితులను సంబంధిత



వైద్య కేంద్రాలకు అనుసంధానం చేసి, చికిత్స కొనసాగించేలా పర్యవేక్షించాలని సూచించారు. నిర్వహించిన అవగాహన, సలహాలు, పరీక్షలు, తదుపరి పర్యవేక్షణ కార్యక్రమాల వివరాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని అధికారులకు సూచించారు.జిల్లా హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవీ నియంత్రణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రతి సంస్థ తన పరిధిలో అవగాహన కార్యక్రమాలు, సలహాలు, పరీక్షలు, కేసుల గుర్తింపు, వైద్య సేవలకు అనుసంధానం, తదుపరి పర్యవేక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.హెచ్ఐవీ నియంత్రణ కేవలం వైద్య ఆరోగ్యశాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత ప్రభుత్వ శాఖలు సమష్టిగా పనిచేసినప్పుడే వ్యాప్తిని మరింత సమర్థవంతంగా అరికట్టగలమని అధికారులు తెలిపారు."హెచ్ఐవీపై అవగాహనఅపోహలకు దూరం, పరీక్షలుముందస్తు గుర్తింపుకు మార్గం, చికిత్సఆరోగ్యకరమైన జీవితానికి బలం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ఈ సమావేశంలో కార్యక్రమ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, ఆరోగ్య సిబ్బంది, జిల్లాలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**జమ్మికుంట ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**

భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ దేశాన్ని ఆధునిక అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు దూరదృష్టితో ఆలోచించిన మహానాయకుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. యువభారత ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన ఆయన కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలను ప్రోత్సహించి భారతదేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించేందుకు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించడం, గ్రామీణ భారత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పరశు రామారావు, టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు పొనగంటి రవీందర్, దొడ్డి శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, చదరాజు, దిడ్డి రామ్మోహన్, కుతాడి తిరుపతి, యాట్ల అశోక్, ఎగిత అశోక్, నాయకులు పూదరి శివకుమార్, గౌడ్ శ్రీనివాస్, యాదవ్ బండి పవన్, ఎండీ సలీం, బొంగాని వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర ఆలయంలో డిజిటల్ చెల్లింపులు భక్తుల కోసం పీఓఎస్, మిషన్ల సేవలు ప్రారంభం

## - ఆలయ అభివృద్ధిభక్తుల సౌకర్యమే లక్ష్యం: భీమేశ్వర స్వామి ఆలయంలో క్యాష్లెస్ సేవలను పరిశీలించిన ఈవో రమాదేవి

**వేములవాడ,ఆగస్టు,20:ప్రజాజ్యోతి.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఆధునిక, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం నగదు రహిత (క్యాష్లెస్) చెల్లింపుల కోసం 'పాయింట్ ఆఫ్ సేల్' మిషన్ల సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ యంత్రాల నిర్వహణ మరియు వినియోగంపై ఇండియన్ బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి డెమో ప్రదర్శించారు. మరో రెండు





నుండి మూడు రోజుల్లో ఈ పీఓఎస్ యంత్రాలు భక్తులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. వీటి ద్వారా భక్తులు నగదుతో పనిలేకుండా డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులతో పాటు యూపీఐ,డిజిటల్ విధానాల ద్వారా సేవల రుసుములను సులభంగా చెల్లించవచ్చు. ఆలయంలోని ప్రధాన బుకింగ్ కౌంటర్, లడ్డూ కౌంటర్, కోడె మొక్కుబడి కౌంటర్, ప్రోటోకాల్ కార్యాలయం, విరాళాల కౌంటర్లలో ఈ డిజిటల్ సేవలను అందుబాటులోకి తెస్తున్నారు.భక్తులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందించడమే దేవస్థానం ముఖ్య ఉద్దేశమని ఆలయ ఈవో ఎల్. రమాదేవి తెలిపారు. నగదు రహిత లావాదేవీల ద్వారా భక్తులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా పారదర్శకమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో భక్తుల కోసం మరిన్ని వసతులు ప్రవేశపెడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వివరాలను దేవస్థాన పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ ప్రకటన ద్వారా తెలిపారు.

# దోమల ఉత్పత్తి స్థలాలను నిర్మూలించలి రామమూర్తి విశ్రాంత సామాజిక ఆరోగ్య అధికారి

**తిమ్మాపూర్, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాల లో ప్రిన్సిపాల్ వనజ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విశ్రాంత సామాజిక ఆరోగ్య అధికారి గడ్డమీది రామమూర్తి మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ మలేరియా వ్యాధి వ్యాప్తిలో దోమల పాత్రను శాస్త్రీయంగా నిరూపించిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించబడుతుంది ప్రజలు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమల ఉత్పత్తి స్థలాలను నిర్మూలించాలని ఆరోగ్య అధికారి సూచించారుదోమ గ్రుడ్డు లార్వా ప్యూప మూడు దశలు నీటిలోనే ఉంటాయి కాబట్టి డ్రై డే చేయడం వలన లార్వా స్థాయి లోనే అరికట్టేందుకు ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు**

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.పాత టైర్లు కొబ్బరి చిప్పలు ఖాళీ డబ్బాలు ప్లాస్టిక్ వస్తువులు పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలి.

**రాత్రివేళ దోమతెరలు ఉపయోగించాలి.**

ఇంటి చుట్టూ చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలి జ్వరం వచ్చినప్పుడు స్వయంగా మందులు వాడకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలి దోమల నివారణకు విద్యార్థులు అధ్యపకులచే ప్రతిజ్ఞ చేయుంచినారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.వనజ,అధ్యాపకులు ఆరోగ్య పర్య వేక్షకురాలు వెంకటేశ్వరీ,ఆరోగ్య కార్యకర్త కవిత,ఆశా కార్య కర్తలు ఆడిచెర్ల రజిత,నాయిని రజిత,బొర్ర అనిత,అట్ల వనిత పాల్గొన్నారు.



# జానపద పరిరక్షణకు కళాకారుల ఐక్యతేబలం

## - అరుణోదయ విమలక్క

**వేములవాడ,ఆగస్టు,20:ప్రజాజ్యోతి.**



జానపద కళల పరిరక్షణకు కళాకారుల ఐక్యతే ప్రధాన బలమని అరుణోదయ విమలక్క అన్నారు. వేములవాడలో ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాల వారీగా సభ్యత్వం పొందిన కళాకారులకు సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో జరిగిన కార్యక్రమంలో అరుణోదయ విమలక్క కళాకారులకు గుర్తింపు కార్డులను అందజేశారు.ఐటీఎఫ్ ఫౌండర్ సభ్యులు మారం ప్రవీణ్కుమార్, బుర్ర నట్రాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ తెలంగాణ పల్లె సంస్కృతి, జానపద కళలు ఈ నేలలో పుట్టిన గొప్ప సాంస్కృతిక సంపద అని పేర్కొన్నారు. మట్టి పరిమళించినట్టే పల్లె గొంతుక నుంచి వెలువడే జానపద గీతానికి ప్రత్యేకమైన మాధుర్యం ఉంటుందని అన్నారు.జానపద కళలు, పల్లె సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత కళాకారులపై ఉందని తెలిపారు. కళాకారులకు సముచిత గుర్తింపు, వారి అభ్యున్నతి కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాకారుల సమస్యలను సమష్టిగా పరిష్కరించుకునేందుకు సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఐటీఎఫ్ ఫౌండర్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాల వారీగా కళాకారులను సంస్థలో భాగస్వాములను చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ ద్వారా కళాకారులకు సంస్థతో అధికారిక అనుబంధం ఏర్పడటంతో పాటు వారి సంక్షేమం, అభ్యున్నతికి మరింత సమన్వయంతో పనిచేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.కళాకారుల సమస్యల పరిష్కారం, వారి హక్కులు, సంక్షేమం కోసం ఐటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం గుర్తింపు కార్డులు పొందిన కళాకారులకు అరుణోదయ విమలక్క శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం పటేల్స్ అధ్యక్షుడు కొండ దేవయ్య, స్థానిక నాయకులు ఇప్పపుల అజయ్, మారం కుమార్తో పాటు పలువురు కళాకారులు, ఐటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి....

## - శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి, ఎస్బిటెట్ బలోపేతం చేయాలి...

## - విద్యార్థుల ఆందోళనతో కలెక్టరేట్ వద్ద భారీగా పోలీసుల మోహరింపు..

## - విద్యార్థుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్..



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 20 ప్రజాజ్యోతి న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తూ గురువారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కలెక్టరేట్ వద్ద విద్యార్థుల నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం దద్దరిల్లింది కలెక్టరేట్ ముందు విద్యార్థులు బైఠాయించారు. విద్యార్థుల ఆందోళనతో భారీగా పోలీసులు మోహరించారు, కలెక్టరేట్లోకి చొచ్చుకు వెళ్ళడానికి విద్యార్థులు ప్రయత్నించగా అడ్డుకున్న పోలీసులు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వాటి బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జీ.వో.ఎం.ఎస్.నెం: 97/ 2026 లో పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ జాతీయ విద్యావిధానం లో భాగంగా ఏర్పాటు చేశారు. ఆనంద్ మహేంద్ర ను చైర్మన్ గా ఉన్న (పిపిపి)లో భాగంగా నడుస్తున్న యూనివర్సిటిలో విలీనంచేస్తే ప్రభుత్వ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. సాంకేతిక విద్య ప్రైవేటు పరం అయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా వీటిని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ లో వీలీనం చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం లేదని, తక్షణమే ప్రభుత్వం తమకు వీలీనం చేసే ఉద్దేశ్యం లేదని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యకు " స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్"(రాదీజు) కీలకమైన సంస్థ అని, దాని పాత్రను కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని కోరారు.ప్రభుత్వం శక్తి పాలసీ తీసుకుని వస్తే విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్ళాడానికి అవకాశం లేక అలాగే వారి అకడమిక్స్ ఏవరు నిర్ణయించాలో అర్థం కానీ పరిస్థితి ఉంటుందని, ఎస్బీటిఈటీని కోనసాగించి, దాని



పరిధిలోని పాలిటెక్నిక్ విద్యను కోనసాగించాలని కోరారు. ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్‌లు, హాస్టళ్లు, భవనాలు, బోధనా సిబ్బంది తదితర అవసరాలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నాణ్యమైన అధ్యాపకులు, ల్యాబ్‌లు, వర్క్‌షాప్‌లు, హాస్టళ్లు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక కరిక్యులమ్‌తో పాటు ఉన్నత విద్యకు వెళ్లేందుకు సరైన అకాడమిక్ స్టాండర్స్, ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, నాయకులు సాయిరాం, రషీద్, ముబారక్, జశ్వంత్, సాయితేజ, విజయ్,బాలాజీ, ఆదిత్య, రేహాన్,మానస, అభిజ్ఞ, సంజన, ప్రణీత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని లో పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగుపరచాలి

## - పాత సీసీ రోడ్లకు మరమ్మతులు చేపట్టండి

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**

మంథని పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం మంథని మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ పాల్గొని పాలక వర్గ సభ్యులతో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య పనులు, పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులకు అవసరమైన వాహనాలు, ఇతర సౌకర్యాల కోసం తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. పాత సీసీ రోడ్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణం లో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సానిటేషన్ నిర్వహణలో భాగంగా పాలక వర్గం విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి 5 స్వచ్ఛ్ ఆటోలు కొనుగోలు చేయుటకు అంగీకరించారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్ మంథని లో వినాయక ఉత్సవాలు, గోదావరి నది పుష్కరాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సూచనలు, సలహాలు, డ్రగ్స్ నియంత్రణ చర్యల పై పాలకవర్గ సభ్యులతో చర్చించారు. సమావేశంలో మంథని మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో వర్ష కాలం దృష్య రోడ్ల పై ఏర్పడిన గుంతలను చిప్స్(స్టోన్ డస్ట్)తో పూడ్చేందుకు ఆమోదం తెలిపారు. అంబేద్కర్ నగర్ లో నూతన బోర్ వెల్, 9వ వార్డు లోని మహలక్ష్మి దేవాలయం ఆవరణలో నూతన బోర్ మోటార్ కొనుగోలు, తాత్కలిక మార్కెట్ వద్ద గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్ సభ్యులతో చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మంథని సీఐ బుద్దే స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్ లు పాల్గొన్నారు.

# కరస్పాండెంట్ హత్యకు నిరసనగా ర్యాలీ

**చొప్పదండి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

నల్గొండ జిల్లాలో జరిగిన పాఠశాల కరస్పాండెంట్ రూపారెడ్డి దారుణ హత్యకు నిరసనగా చొప్పదండి ట్రస్మ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు అందరూ కలిసి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తెలంగాణ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ట్రస్మా అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఘటనకు కారకులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇట్లాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయినిలకు తగిన రక్షణ కల్పించాలని, పిల్లల అలవాట్లను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, పిల్లలు ఫోను చూస్తూ చెడు అలవాట్లకు లోనవుతున్నారని, ఫోన్ చూస్తున్నప్పుడు పిల్లలను గమనించాలని కోరారు.కార్యక్రమంలో ట్రస్మ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి , పద్మాకర్ రెడ్డి,తమ్మడి శ్రీమతి కనకరాజు, లక్ష్మారెడ్డి ,నరేందర్, రాకేష్ రెడ్డి ,రవికుమార్, లింగారావు, దేవానంద్, మండల అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



# పురుగుల మందుల వాడకంపై రైతులకు అవగాహనా సదస్సు

- కోర్టెవా అగ్రిసైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో కార్యక్రమం

**ధర్మారం,ఆగస్టు 20(ప్రజా జ్యోతి):**

ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో కోర్టెవా అగ్రిసైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం రైతులకు పురుగుల మందుల వినియోగం, సస్యరక్షణ చర్యలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కంపెనీ జెడ్‌బీఎం సందీప్‌రెడ్డి, టీబీఎం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పంటల్లో సస్యరక్షణ,కలుపు నివారణకు ఉపయోగించే కొరియన్,నోవిక్సిడ్, నోవలెక్ట్ మందుల వినియోగంపై రైతులకు వివరించారు.అలాగే మోగి పురుగు,సుడిదోమ నివారణ కోసం మావిలాన్ అనే కొత్త మందును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.అదేవిధంగా వివిధ తెగుళ్లు, దోమల నివారణకు గెలీలియో, సెన్సా,పెక్సాలన్ మందులను సరైన పద్ధతిలో ఉపయోగించడం ద్వారా పంటను రక్షించుకోవడంతో పాటు పెట్టుబడి ఖర్చును తగ్గించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఇలాంటి అవగాహనా కార్యక్రమాల ద్వారా పంటల రక్షణ, పురుగుల మందుల సరైన వినియోగంపై రైతులకు ఉపయోగకరమైన సమాచారం అందు తుందని పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కోర్టెవా అగ్రిసైన్స్ కంపెనీ ఉద్యోగులు కందుల నవీన్, రాజుకుమార్, ప్రేమ్ సాగర్‌తో పాటు దొంగతుర్తి గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలి

- లబ్ధిదారులకు ఎమ్మెల్యే సూచన

**తిమ్మాపూర్, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని మానకొండూర్ కోరారు మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చునూరు గ్రామానికి రెండో విడుతలో 11 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టి నిర్ణీత గడువులోగా గృహప్రవేశాలు జరుపుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో పచ్చునూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ రొంటాల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం అశోక్,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలగోని మల్లయ్య, నాయకులు కుమార్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంథని బాలికల జెడ్పిహెచ్ఎస్ లో స్కూల్ పీపుల్ లీడర్ ఎలక్షన్స్

- ఎన్నికలలో హెడ్ బాయ్ గా చక్రధర్, హెడ్ గర్ల్ గా తేజస్విని




**మంథని, ఆగస్టు (ప్రజాజ్యోతి):**

మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరానికి గాను స్కూల్ పీపుల్ లీడర్ ఎలక్షన్స్ లో భాగంగా హెడ్ బాయ్ హెడ్ గర్ల్ అసిస్టెంట్ హెడ్ బాయ్ అసిస్టెంట్ హెడ్ గర్ల్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు, ఈ ఎన్నికలలో 26 మంది విద్యార్థులు పోటీ పడగా 241 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో హెడ్ బాయ్ గా చక్రధర్, హెడ్ గర్ల్ గా తేజస్విని, అసిస్టెంట్ హెడ్ బాయ్ గా అచ్యుత్ గోపాల్ అసిస్టెంట్ హెడ్ గర్ల్ గా సాయి దివ్య మనస్విని ఎన్నుకోబడ్డారు. ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులచే స్కూల్ పీపుల్ లీడర్స్



గా ప్రమాణస్వీకారం చేయించారు. ఎన్నికైన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధాడి సుమలత శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హెచ్ఎం సుమలత మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎలా ఉంటుందో తెలియజేయడానికి పాఠశాలలో మోడల్ ఎలక్షన్స్ నిర్వహించినట్లు తెలిపారు, దీనివల్ల విద్యార్థులలో ఎన్నికలు, ఫలితాలు, నాయకత్వ లక్షణాలపై అవగాహన పెరిగి రేపటి బాధ్యతాయుత భావిభారత పౌరులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మంథనిలో శ్రీలక్ష్మి, పవనసుత రైస్ మిల్లుల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**మంథని, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి పారా బాయిల్డ్ రా రైస్ మిల్, మంథని మార్కెట్ కమిటీ సమీపంలోని పవనసుత రా రైస్ మిల్లుల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు





నిర్వహించారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో యాక్షన్ పాడికి సంబంధించి ప్రభుత్వానికి శ్రీలక్ష్మి పారా బాయిల్డ్ రా రైస్ మిల్లు యజమాని డబ్బులు బకాయి ఉన్నాడు. రూ. 8.60 కోట్లు ప్రభుత్వానికి బకాయి ఉండగా విజిలెన్స్ అధికారులు బకాయి చెల్లించాలని సూచించడంతో రూ. 50 లక్షలకు చెక్కు రాసి ఇవ్వడంతో పాటు ప్రభుత్వ నిర్ణయించిన గడువులోపు బకాయి మొత్తం చెల్లిస్తానని అధికారులకు మిల్లు యజమాని తెలిపారు. పవనసుత రైస్ మిల్ యజమాని రూ 9 కోట్ల పైచిలుకు బకాయి ఉండగా అధికారుల తనిఖీల సమయంలో అందుబాటులో లేదుఈ తనిఖీలో విజిలెన్స్ డిఎస్ పి సీతారెడ్డి, సిఐలు అనిల్ కుమార్, వరుణ్ కుమార్, తహసిల్దార్ దినేష్ చంద్ర, సివిల్ సప్లై డిటి పోచయ్య, ఎఫ్ఐ రాజిరెడ్డి లు ఉన్నారు.

# పంట కుంట .ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల .నీటి నిలువకు ఎంతో దోహదపడతాయి

సర్పంచ్ తు ల మనోహర్రావు, ఏ.పి.ఎం. లవకుమార్.



**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మొట్లపల్లి గ్రామానికి చెందిన చొప్పరి స్వామి అనే రైతు భూమిలో. జలపిరి పథకంలో భాగంగా. పంట కుంట నిర్మాణానికి .సర్పంచి తులం మనోహర్రావు ఏపిఎం లవ కుమారు తదితర సిబ్బందితో కలిసి.గురువారం రోజున ముగ్గు పోసి పని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఇంట్లో నీటి నిల్వ కోసం. వి.బి.జి. రామ్ .పథకం ద్వారా ఇంటికో ఇంకుడు గుంత. నిర్మించుకోవాలని వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మహేందర్రెడ్డి. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్. ఉప సర్పంచ్ బొమ్మెళ్ళ సుమలత సదయ్య .వివిధ శాఖల సిబ్బంది. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలి హత్యకు నిరసనగా

## జమ్మికుంటలో కొవ్వొత్తుల ర్యాలీ




**జమ్మికుంట,ఆగస్టు20 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌరస్తా వద్ద జరిగిన ర్యాలీలో రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తును తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేర్చే బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అలాంటి ఉపాధ్యాయురాలు హత్యకు గురికావడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. ఉపాధ్యాయుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే గురువులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు రహమాన్ మాట్లాడుతూ.. రూపారెడ్డి హత్య బాధాకరమని, ఘటనకు పాల్పడిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు తమ గురువులను గౌరవించేలా, ఉపాధ్యాయులు భయరహిత వాతావరణంలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

### - మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని

### - ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**జమ్మికుంట, ఆగస్టు20 (ప్రజాజ్యోతి):**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరూ ఆయనను స్మరించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్‌గాంధీ యువతకు ఎన్నో అవకాశాలు కల్పించారని అన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలక పాత్ర కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. యువతకు అవకాశాలు కల్పించడం, గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఆయన విశేష కృషి చేశాడన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన పాత్ర చిరస్మరణీయమైందని అన్నారు. అలాగే ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని, యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, పట్టణాధ్యక్షుడు మేకల తిరుపతి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, కౌన్సిలర్లు సమ్మయ్య, సొల్లు సునీత, మొగిలి, సందమల్ల పుణ్య, వెంకట్, జన్నోజు భాస్కర్, సీనియర్ నాయకులు సొల్లు బాబు, రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, కుమారస్వామి, సంపత్, ఉప్పు శ్రీనివాస్, సందమల్ల బాబు తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లపై కొరడా...

## సర్పంచి ఇల్లెందుల గీతాంజలి ....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గల అనుమతి లేని రియల్ ఎస్టేట్ వాటిని గ్రామపంచాయతీ హద్దు రాళ్ళను తొలగించారు .ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేని అక్రమ వేయించర్లను హద్దురాలను తొలగిస్తున్నామని ప్రతి ఒక్క వేంచర్ యజమానులు నాలా పన్ను లేఔట్ పర్మిషన్ తప్పక తీసుకోవాలని కోరారు కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.



# లంచం తీసుకుంటూ

## ఏసీబీకి చిక్కిన మొలంగూర్ జిపిఓ

**శంకరపట్నం: ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామానికి చెందిన జిపిఓ శ్రీనివాస్ లంచం తీసుకుంటూ భూమికి సంబంధించిన పనిని పూర్తి చేసేందుకు లంచం డిమాండ్ చేసిన ఓ అధికారి ఏసీబీకి చిక్కాడు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ పాలన అధికారిగా పనిచేస్తున్న శ్రీనివాస్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం వలపన్ని పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి తెలిపారు. ఏసీబీ డీఎస్పీ వివరాల ప్రకారం.. రాజాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి పేరుపై ఉన్న భూమిని తన పేరు, తన తల్లి పేరుపైకి మార్చేందుకు సంబంధిత ప్రక్రియ చేపట్టాడు. ఇందుకోసం ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించి నివేదిక సమర్పించేందుకు గ్రామ పాలన అధికారి శ్రీనివాస్ రూ.20 వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. బాధితుడు రూ.15 వేలు ఇచ్చేందుకు అంగీకరించడంతో ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని బాధితుడు ఏసీబీ అధికారులకు తెలియజేశాడు. గురువారం బాధితుడు రూ.15 వేలు తీసుకుని అధికారి వద్దకు వెళ్లగా.. మరో రూ.5 వేలు ఇస్తేనే పని పూర్తవుతుందని శ్రీనివాస్ చెప్పినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. దీంతో మొత్తం రూ.20 వేలు లంచం ఇస్తున్న సమయంలో తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి శ్రీనివాస్‌ను పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.



## క్యాన్సర్ వ్యాధి రాకుండా విద్యార్థినిలకు

### - హెచ్. పి.వి. వ్యాక్సిన్- డాక్టర్ శ్రీ చందన

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మల్యాల మోడల్ స్కూల్లో. చదువుకుంటున్న 14 సంవత్సరాల బాలికలకు. భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండేందుకు. హెచ్. పి. వి. వ్యాక్సిన్ను. గురువారం రోజున వేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నీరజ .సరోజ .ఏ.ఎన్.ఎం.జే. సునీత. ఆశ వర్కర్లు. స్వరూప. మమత.తదితరులు పాల్గొన్నారు.



## జై సేవాలాల్ తండలో తీజ్ వేడుకలు...

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలం గ్రామపంచాయతీ పరిధిలో ఈరోజు ఘనంగా తీజ్ పండుగని నిర్వహించారు బంజారాల సంప్రదాయ ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత సంతోష్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులు తండా పెద్ద మనుషులు భాగ్య నాయక్ బాబు సింగ్ విద్యానాయక్ జిల్లా నాయక్ వేడుకల్లో పాల్గొన్నారు.





## ఊసన్న పల్లె .పాఠశాల విద్యార్థులకు. ఘూట్లు అందజేత

### - ఎం. ఈ .ఓ. సిరిమల్ల మహేష్.

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. ఊసన్న పల్లె గ్రామంలో గల. ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలోని .విద్యార్థులకు .మండల విద్యాధికారి సిరిమల మహేష్ లతోపాటు తదితరుల చేతుల మీదుగా గురువారం రోజున అందజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేకుల జ్యోతి రఘు. హెచ్ఎం లు వెంకటేష్ .ఈర్ల సమ్మయ్య .ఉప సర్పంచ్ మేడి అశోక్ .చైర్మన్ పెండ్లి స్వరూప .ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కోతిరాంపూర్, చింతకుంటలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

### - తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి )**

నగరంలోని కోతిరాంపూర్ మరియు చింతకుంట ప్రాంతాల్లో బంజారా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన లితీజ్ ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తీజ్ ఉత్సవాలు మహిళల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఉత్సవాల్లో బంజారా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు ,బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం గారు,కార్పొరేటర్లు మాసం



గణేష్, ఏపీపీ చంద్ర,బండ రమణారెడ్డి ,తోట అనిల్ ,గాజా రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్ర పద్మ అనిల్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, విప్పల సాయి జ్యోతి, గడ్డి ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 20(ప్రజాజ్యోతి)**

సినీ నటుడు చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు కరీంనగర్ మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తుగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మెగా యూత్ ఫోర్స్ కరీంనగర్ నాయకులు గాలిపెల్లి కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వెలుపుల వెంకటేష్, తెలంగాణ మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ కసా రాజు, తెలంగాణ రాష్ట్ర ఉత్తర కన్వీనర్ మిడిదొడ్డి కపిల్ మాధవ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు కోడూరి హరికృష్ణ గౌడ్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 16 సంవత్సరాలుగా మెగా బ్రదర్స్ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమన్నారు. మెగా హీరోల జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలతో పాటు



వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మెగా యూత్ ఫోర్స్ అభిమానులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో గాలి శ్రీనివాస్, సుల్తాన్, మురళితో పాటు పలువురు మెగా అభిమానులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాటిపల్లి ప్రభు, ఫహద్, మామిండ్ల కిరణ్, వడ్లూరి శ్రీనివాస్, గాలిపెల్లి కుమార్, నాగరాజు, కరుణాకర్, మంథని సూరి, గాలి శ్రీను, విజయ్, వినయ్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక లోకం కదం తొక్కాలి

### - మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ టౌన్,ఆగస్టు 20(ప్రజాజ్యోతి )**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా కార్పొరేట్ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తోందని




విమర్శించారు. సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్ పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ ఏఐటీయూసీ నాలుగో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 6న నిర్వహించే బహిరంగ సభకు వేలాదిగా కార్మికులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, సీపీఐ నాయకులు కొయ్యడ సృజన్ కుమార్, న్యాలపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ



**బీర్ పూర్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఉచిత నోట్ బుక్స్‌ను పంపిణీ చేస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ హరీష్, వార్డు మెంబర్ సతీష్ హాజరై, విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్య రంగానికి పెద్దపీట వేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో




లైబ్రరీ మేడం నాగలత, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకీన్‌పూర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**కోరుట్ల రూరల్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

ఆధునిక భారత నిర్మాణంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, 6వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని 6వ వార్డు ఏకీన్‌పూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ, దేశంలో కంప్యూటర్ విప్లవానికి శ్రీకారం చుట్టి ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. నేడు భారత్ ప్రపంచ ఐటీ హబ్‌గా ఎదగడానికి ఆయన దూరదృష్టి కారణమని కొనియాడారు. అలాగే ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించిన దూరదృష్టి నాయకుడని పేర్కొన్నారు. జవహర్ నవోదయ పాఠశాలల స్థాపనతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. కవి, రచయిత రాస భూమయ్య మాట్లాడుతూ, దేశ సమగ్రత



కోసం ప్రాణాలర్పించిన శాంతికాముకుడిగా రాజీవ్ గాంధీని స్మరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు మేడిపల్లి శేఖర్ రెడ్డి, బన్న రాజేష్, కల్లెం శంకర్ రెడ్డి, ఊరుమడ్ల వెంకటి, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్, రాజేష్, స్వప్నకర్, రవి, అశోక్, రాజు, అరుణ్, నారాయణ తదితరులు, కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ



**కోరుట్ల రూరల్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)**

కోరుట్ల మండలంలోని ధర్మారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చిన్నారులు చదువుతో పాటు ఆటలు, పాటలు, సృజనాత్మక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనేలా ప్రోత్సహించడం ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడవచ్చుని అన్నారు. చిన్నారుల ఆనందమే మన పాఠశాల అభివృద్ధికి తొలి అడుగు అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ , పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వనమహోత్సవం

## - బస్ డిపో చౌరస్తాలో

## మొక్కలు నాటిన ప్రముఖులు

**మెట్‌పల్లి, ఆగస్టు 20,ప్రజా జ్యోతి:**

వనమహోత్సవంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని బస్ డిపో చౌరస్తా వద్ద ఫౌంటెన్, రోడ్డు డివైడర్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణాన్ని పచ్చదనంతో నింపడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. మొక్కల సంరక్షణతో భావితరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రాజారాంపల్లిలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు,

**ఎండపల్లి, ఆగస్ట్ 20, ప్రజా జ్యోతి,**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను రాజారాంపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, సూరారం సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ,శ్రీనివాస్, చర్లపల్లి సర్పంచ్ పడిదం లావణ్య,మొగిళి, రాజారాంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గాండ్ల చంద్రమౌళి, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షుడు రాజయ్య, గోడిశేలపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గోపు రాకేష్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# దస్తగిరిగుట్ట వద్దు.. రాజారాంపల్లి ముద్దు

## - మండల శాశ్వత కార్యాలయాలు రాజారాంపల్లిలో ఏర్పాటు చేయాలని గ్రామస్తుల నిరసన,

**ఎండపల్లి, ఆగస్టు 20:, ప్రజా జ్యోతి,**

ఎండపల్లి మండలానికి నూతన ప్రభుత్వ శాశ్వత కార్యాలయాలు సమీపంలోని దస్తగిరిగుట్టలో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నట్లు తెలియడంతో సమాచారం అందుకున్న రాజారాంపల్లి గ్రామస్థులు , దస్తగిరిగుట్ట వద్దు..రాజారాంపల్లి ముద్దు,అంటూ నినాదాలు చేస్తూ వివేకానంద కూడలి వద్ద రహదారిపై ప్ల కార్డ్ లతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజారాంపల్లి గ్రామం మండలంలోని పలు గ్రామాలకు అందుబాటులో ఉంటుందని .ఇక్కడ రాకపోకలకు అనుకూలమైన సౌకర్యాలు ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు, అలాకాకుండా దస్తగిరిగుట్టలో కార్యాలయాలు ఏర్పాటు చేస్తే దూరప్రాంత ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కార్యాలయాల ఏర్పాటుపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ప్రజలకు రవాణా, మౌలిక వసతులు అందుబాటులో ఉండే ప్రాంతాన్నే ఎంపిక చేయాలని రాజారాంపల్లిలోనే నూతన శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారుకోరారు.



# రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**మెట్పల్లి, ఆగస్టు 20, ప్రజాజ్యోతి:**

భారత మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకుని మెట్పల్లి పట్టణంలోని 11వ వార్డు స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 11వ వార్డు ఇన్చార్జి కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొమిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా దేశానికి, ముఖ్యంగా పేద ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ అభివృద్ధి, ఆధునిక సాంకేతికతకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, మెట్పల్లి పట్టణ బస్సు యూనియన్ సభ్యులు రాజన్న, పుడికారపు గంగారెడ్డి, పుడికారపు ఈశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కడెం సాయి ప్రదీప్, గణేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# భీమారం లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**భీమారం, ఆగస్టు 20:(ప్రజాజ్యోతి )**

మండల కేంద్రంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి నాయకత్వంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. భారతదేశంలో సాంకేతిక విప్లవానికి బలమైన పునాదులు వేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశాన్ని ఆధునిక సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన రాజీవ్ గాంధీ సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు పుల్లూరి



ఉమారాణి-దేవయ్య, సర్పంచులు చెక్కపెల్లి సంజీవ్-స్వాతి, దాసరి గణేష్, బొమ్మెన ప్రశాంత్, ఉపసర్పంచ్ నేరెళ్ల రాజు, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, బీసీ సెల్ అధ్యక్షుడు ముంజ కిషన్, సోషల్ మీడియా ఇన్చార్జి భూరం అరుణ్, సీనియర్ నాయకులు చెక్కపెల్లి శంకర్, ఎండి హైమద్, గుగ్గిళ్ల గంగారాం, బైర అంజయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


# షాదీఖానా నిర్మాణంపై కదలిక..

## - కలెక్టర్‌ను నివేదిక కోరిన ఉర్దూ అకాడమీ- రూ.73 లక్షలు మంజూరు.. పనులు మాత్రం పూర్తి కాలేదు


## - పేద, సామాన్య ప్రజల కోసం షాదీఖానాను వెంటనే పూర్తి చేయాలి- ఆర్టీఐ కార్యకర్త ఆరిఫ్

**కోరుట్ల,ఆగస్ట్ 20 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని సర్వర్‌నగర్‌లో ప్రతిపాదించిన ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానా (మ్యారేజ్ కమ్యూనిటీ హాల్) నిర్మాణంపై అధికారికంగా కదలిక ప్రారంభమైంది. షాదీఖానా నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని తెలంగాణ ఉర్దూ అకాడమీ జగిత్యాల జిల్లా కలెక్టర్‌ను కోరింది. ఈ పరిణామంపై సామాజిక, ఆర్టీఐ కార్యకర్త మొహమ్మద్ ఆరిఫ్ హర్షం వ్యక్తం చేశారు.



TELANGANA URDU ACADEMY



...is further submitted that, the Government has requested to submit ... report for taking further necessary action in the matter.

...herefore, it is request you to submit the Detailed report of Urdu G... ...adikhana (Marriage Community Hall) located at Sarwar Nagar St... Town, Jagtial district in full shape to Telangana Urdu Academy ... submission to the Government.

Yours faithfully,

DIRECTOR/SECRETARY

...: Secretary to Government, Minorities Welfare Departme... B.R.Ambedkar Secretariat, Hyderabad.
... District Minorities Welfare Officer (DMWO), Jagtial District ... necessary action.
... Mohammed Arif, Social and RTI Activist, H.No.4-1-296, Bilal... ...eet, Korutla – 505326, Jagtial District.
...S/F

### - ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఆరిఫ్

ఈ సందర్భంగా మొహమ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ.. సర్వర్‌నగర్‌లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడేలా షాదీఖానా నిర్మించాలని కోరుతూ తాను ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. తన దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం విషయాన్ని తెలంగాణ ఉర్దూ అకాడమీకి పంపిందన్నారు.తాజాగా తెలంగాణ ఉర్దూ అకాడమీ నుంచి జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రావడం, షాదీఖానా నిర్మాణానికి సంబంధించిన సమగ్ర నివేదికను కోరడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

### - రూ.73 లక్షల నిధులు మంజూరు

షాదీఖానా నిర్మాణానికి వివిధ ప్రభుత్వ పథకాల కింద నిధులు మంజూరైనట్లు ఆరిఫ్ తెలిపారు. ాణఖీ ద్వారా రూ.38 లక్షలు, ుఖఖీ×ణజ ఫేజ్-1 ద్వారా రూ.25 లక్షలు, ాదీవీ ద్వారా రూ.10 లక్షలు.. మొత్తం రూ.73 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.ఇంత భారీ మొత్తంలో నిధులు మంజూరైన నేపథ్యంలో నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి, ఇప్పటివరకు జరిగిన పనులు, నిధుల వినియోగం తదితర అంశాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు.

### - నిధులు మంజూరయ్యాయి.. షాదీఖానా ఎప్పుడు పూర్తవుతుంది?

పేద, సామాన్య ప్రజల వివాహ కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడే షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అయినప్పటికీ నిర్మాణం పూర్తికాకపోవడం బాధాకరం. మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించి, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి అని ఆరిఫ్ డిమాండ్ చేశారు.

### - పూర్తి నివేదికతో వాస్తవాలు వెలుగులోకి రావాలి

తెలంగాణ ఉర్దూ అకాడమీ కోరిన విధంగా జిల్లా అధికారులు షాదీఖానాకు సంబంధించిన మంజూరు ఉత్తర్వులు, నిధుల వినియోగం, ఇప్పటివరకు జరిగిన నిర్మాణ పనులు, మిగిలిన పనులు, ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలతో సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆరిఫ్ కోరారు.ప్రభుత్వం స్పందించి జిల్లా కలెక్టర్ నుంచి నివేదిక కోరడం ద్వారా ఈ అంశం మరోసారి అధికారుల దృష్టికి వచ్చింది. ఇకనైనా ప్రక్రియ వేగవంతం చేసి షాదీఖానా నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అని మొహమ్మద్ ఆరిఫ్ అన్నారు.

# బీర్ పూర్ రెవెన్యూ ఆర్.ఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్..

## - ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు మర్యాదపూర్వక కలయిక



**బీర్ పూర్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండల రెవెన్యూ కార్యాలయ నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్.ఐ) గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గురువారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జగిత్యాలలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు నూతన ఆర్.ఐ శ్రీనివాస్ ఒక మొక్కను అందజేసి అభినందనలు తీసుకున్నారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను సమర్థవంతంగా అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు సూచించారు.